


"రెండు ఖూనీలు చేసిన నేరానికి వారంటు నుతప్పించుకుని గతయేళ్ల నుండి దేశంలోని పోలీసుదళాన్ని ముప్పతిప్పలు పెట్టి ఎన్నో అత్యాచారాలు చేసిన దొంగరాముడికి ఉరిశిక్ష విధించబడమైనది. ఇంకొక వారంరోజులలో ఇతడు ఉరితీయబడతాడు" అంటున్న జడ్జి తీర్పువాక్యాలు నా కుడిచెవిలోంచి ఎడమచెవిద్వారా ఆకాశంలోకి దూసుకు వెళ్ళిపోయాయి. న్యాయాన్ని తప్పించుకు తిరిగే నాకు చిక్కులో బల్లెమవడం, చాటునఉండి లోకానికి అపకారంచేసే ఘరానామనుష్యులని బయటికి తేవడం, ఎంతో తెలివిగా నాపై మోపిన నేరాల్ని తప్పించుకొని, నా నిర్దోషిత్వాన్ని నిరూపించుకోడానికి ప్రయత్నిస్తూ పరిస్థితుల ప్రాతికూల్యంవల్ల నా బ్రతుకుకోసం తమాషా చౌర్యాలుచేయడం నేను చేసిన అత్యాచారాలు అయ్యాయి. నాకు ఉరిశిక్ష పడడంవల్ల సంతోషించేవాళ్ళెంతమందున్నా, విచారించేవారు కూడా ఉన్నారు లే అనే ధైర్యంతో చిరునవ్వుతో రక్షకభటులమధ్య కోర్టులోంచి దిగాను.

ఇంకొకవారంలో ఈ తుచ్ఛజీవితం అంతమౌతుంది... ఇంకా ఆరు రోజులు... ఐదు రోజులు... నాలుగు రోజులు. ఆ, ఏమిటది! ఖైదు తలుపుదగ్గర తాళం చప్పుడవుతోందేం! తోళ్ళలా సాగుతున్న రొట్టెలుతిని వార్డరిచ్చిన మురికినీళ్ళలో దాహం తీర్చుకొని ఇంకా రెండుగంటలన్నా కాలేదే! అదిగో ఎందుకో సబిన్స్పెక్టర్ గారు వస్తున్నారు. 'పదు బయటికి' అనే కేకతో ఉలిక్కిపడి ఖైదు బయటికివచ్చి అక్కడున్న ఇంకో ఆర్డరితో కలిశాను. ఇంకా నాలుగురోజుల వ్యవధి ఉందనుకున్న శుభముహూర్తం అప్పుడే వచ్చేసిందా అనుకుంటూ, తిక్కనవాళ్ళ సంకెళ్ళచప్పుడుతో శ్రుతికలుపుతూ ఇవతలికి వచ్చాను.

విజిటర్ల గదిలో నలుగురు పెద్దమనుష్యులు కూర్చొని ఉన్నారు. సబ్ఇనస్పెక్టరుగారు వాళ్ళందరికీ వందనం సమర్పించి మాలో ఒక్కొక్కర్నీ చూపిస్తూ, 'ఇతడు రతన్ సింగ్ బి. ఎ., ఇతడు రమేష్ బి. ఎ., ఇతడు రామారావు బి. ఎస్. సి." అంటూ మమ్మల్నందర్నీ పరిచయం చేశాడు.

ఆ తర్వాత ఓ పెద్దమనిషి లేచి మాతో ఇలా అన్నాడు: "మీరందరూ ఘోర నేరాలుచేసి ఇంకో వారంలోగా ప్రాణాలు పోగొట్టుకోబోతున్న దౌర్భాగ్యులు. కాని మీకు ఇంతకన్నా ధైర్యంగా ప్రాణాలు పోగొట్టుకొనే అవకాశం ఇవ్వడానికి మేము ఇక్కడికి వచ్చాము. మా ఎటామిక్ రిసర్చి ఇన్స్టిట్యూట్ వారు చంద్రగ్రహానికి ఇప్పటికి ఏడు రాకెట్లు పంపించారు. వాటన్నిటిలోనూ కుక్కల్ని, కుందేళ్ళనీకూడా పెట్టారు. ఈ రాకెట్లలో ఐదు భూవాతావరణం దాటకుండానే నేల మట్టమై తుక్కుపటలం ఐపోయాయి. తక్కిన రెండూ, ఏమైనాయో పత్తా లేదు. వాటిలోంచి సిగ్నల్సు ఒకటి రెండు గంటలసేపు వచ్చి ఆగిపోయాయి. ఇప్పుడు ఆ విధమైన పరిశోధనలు మాకు ఉపయోగించవనీ, మనుష్యులే రాకెట్లలో వెళ్ళాలనీ నిశ్చయించాము. ఇలాంటి పరిశోధనల్లో ప్రాణం కోల్పోవడానికి సైతం సిద్ధపడేవారు కొంతమంది ఉన్నా, ఇప్పటివరకూ జరిగినవాటినిబట్టిచూస్తే విలువలేని ప్రాణాల్నే ముందు త్యాగంచేయడం మంచిదని మాకు తోచింది. అందుకే మీవద్దకు వచ్చాము. ఎందుకూ పనికిరాకుండా ఉరిశిక్షపొందడంకన్నా ఇలాంటి పరిశోధనల్లో

...ణాన్ని త్యాగంచేయడం మీకూ మంచిదే. మరణశిక్ష పొందినవారికి అదే ఇంకోవిధంగా ఇచ్చినట్లుంటుంది కాబట్టి మాకూ బాధలేదు. దీనికి ఇష్టపడి ముందుకు వచ్చేవారికి మేము తయారుచేసిన కొత్త రాకెట్లు నడపడంలో తగిన శిక్షణ ఇచ్చి మరీ పంపిస్తామని మాత్రం చెప్పగలను."

ఈ మాటలు వింటూంటే అగాధంలోకి పడిపోతున్నవాడికి పట్టుకొమ్మ దొరికినట్టయింది నాకు. అదీ చందనపుకొమ్మ! నా బరువు ఆనగానే విరిగిపోయినా దానితో పాటు నేలపాలైన నాకు దాని విలువ నా దక్కుతుంది గదా అనే తృప్తికలిగింది. ఆయనమాట్లాడ్డం ఆపగానే 'నేను తయార్' అంటూ సంతోష గలగలతో ఒక అడుగు ముందుకు వేశాను. ఇంకో రెండు నిముషాల్లో రతన్‌సింగూ, విశ్వేశంకూడా నాతో కలిశారు. అక్కడవారుమాత్రం ఆశపడి దుర్మరణం పొందడంకన్నా, తాపీగా ఉరిశిక్ష అనుభవించడమే మంచిదనుకున్నారు కాబోలు, మాట్లాడక ఊరుకున్నారు.

## 2

దాదాపు నెలరోజుల్లో రాకెట్ నడపడం, సిగ్నల్స్ ఇవ్వడం పూర్తిగా నేర్చుకొన్నాము. చేతికి సంకెళ్ళు లేకపోయినా మామీద ఎప్పుడూ మిలిటరీ పహరా చాలా కఠినంగానే ఉంటూ ఉండేది. కాని ఒక సాహసకృత్యానికి చిరునవ్వులతో తయారవుతున్న మమ్మల్ని చాలామంది సానుభూతితోనే చూస్తుండేవారు. మము ముగ్గురంగాక తక్కిన ఖైదీలన్నిటినుంచి మొత్తంమీద ఓ ఇరవైమంది మమ్మల్ని చేరారు. ఆ ఇరవై మందిలోనూ ముగ్గురు జెట్ విమానాల ట్రయల్ ఫ్లైట్ లో ప్రమాదంలో చిక్కుకొని మరణించారు. తక్కిన వార్ని నాలుగు బృందాలుగా విడదీశారు. నేనూ, సింగు, మోహన్‌లాల్ రెండవ బ్యాచీలో పడ్డాం.

ఆ రోజు మొదటి బృందం వాళ్ల ప్రయాణం. వాళ్ళ నలుగురిలోనూ విశ్వేశంకూడా ఉన్నాడు. ప్రొద్దున్న 8-30 గంటలకి రాకెట్ బయలుదేరింది. రాకెట్ బయలుదేరడాన్నిబట్టి అది తప్పకుండా భూవాతావరణం దాటిపోతుందని అనుకున్నారు. ఇంకా అనుకోవడంపూర్తికానేలేదు. ఆకాశమంతా పొగతో నిండిపోయి, పెద్ద మంటలతో రాకెట్ నేలమట్టం అయింది. ఒక వేడి నిట్టూర్పుతో మేమంతా వెనుదిరిగాం.

ఇంకో ఐదు రోజుల్లో మా ప్రయాణం ఉందనగానే మమ్మల్ని రాకెట్ పరీక్ష చేయనిచ్చారు. మా రాకెట్ దాదాపు 30 అడుగుల ఎత్తుంది. దానిలో క్రింది 15 అడుగులవరకు జెట్‌ని తయారుచేసే మిషన్లూ అవీ ఉన్నాయి. పై కంపార్ట్‌మెంట్‌ని నిచ్చెన మీదుగా ఎక్కాలి. ఇక్కడ రాకెట్ గోడల మందం దాదాపు ఒక అడుగుదాకా ఉంది. లోపలంతా ఎయిర్ కండిషన్ చేయబడి, పీడనశక్తి ఎప్పుడూ ఒకే విధంగా ఉండేటట్లు అమర్చబడి ఉంది. విద్యుచ్ఛక్తి తయారుచేసే డైనమోలు, సిగ్నల్స్ ఇవ్వడానికి రేడార్, మాట్లాడ్డానికి ఫోనులు, ఈ కంపార్ట్‌మెంట్ చాలా సుఖంగానే కనిపించింది. నేను మెషినరీ అదీ జాగ్రత్తగా పరీక్షించి ఎక్కడా లోటు అదీ లేదని నిర్ధారణ చేసుకుని, వదులుగా ఉన్నట్లనిపించిన స్క్రూలనీ, నట్లనీ బాగా బిగించి క్రిందికి దిగాను. మాకు దాదాపు 15 రోజులకి సరిపడ్డ ఆహారాన్ని, 4 తుపాకుల్ని, 4 టార్చిలైట్లనీ, ఒక చిన్న హెలికాప్టర్ విడిభాగాలనీ దాంట్లో పెట్టించాము.

ఆరోజు మధ్యాహ్నం 12 గంటలకు మా ముహూర్తం నిశ్చయమైంది. ఎనిమిదిగంటలకల్లా సయించకపోయినా నాలుగు మెతుకులు కొరికి రాకెట్ వైపు నడిచాను. నా వెనకాలే సింగూ, లాలూ వచ్చారు. ఎమ్. ఎస్. సి. పట్టా పుచ్చుకున్న లాల్ పాపం అమాయకుడు. తాళికట్టిన భార్యని ఎలా చంపగలిగాడా అనిపించింది అతన్ని చూడగానే. అంత చదువున్నవాణ్ణి, ఇలాంటి అవకాశాన్ని జారవిడిచి ఉరితీయించుకోనా అనే అభిమానంతో ఈ సాహసానికి ఒడిగట్టాడే గాని, తీరా సమయందగ్గరికి వచ్చేవరికి చప్పగా చల్లారిపోయి, పాలిపోయాడు మనిషి! నేనెంత ధైర్యంచెప్పినా ఇంకా పిరికిగా తయారయ్యాడు. సింగు మాత్రం నిండుకుండ-తొణకదు. అతని భావాలేమిటో దేవుడికెరుక! 'కలిసి చావడానికి సిద్ధపడ్డాం. మనమిద్దరం ప్రాణమిత్రులం భాయి!' అన్నాడు నాతో. మాలో ఎంతో ఆనందాన్ని పైకి కనబరుస్తున్నది నేను మాత్రమే. "ఒక అత్యున్నతమైన కార్యాన్ని చేయబోతున్నాననీ, దీంట్లో కృతార్థుణ్ణయితే ఈ ప్రపంచానికంతా మార్గదర్శకుడినౌతాననీ, లేక వికటించినా రేపువచ్చే చావు ఇవాళే వస్తుందికదా అనే ధీమాతోనూ ధైర్యంతోనూ పొంగిపోతున్నాను.

మేము స్పేస్ సూట్స్ అవీ ధరించేసరికి 9 గంటలయింది. మాకు రెండు ఫర్లాంగుల దూరంలోనున్న ఆడిటోరియం అప్పుడే కిటకిటలాడడం మొదలుపెట్టింది. మా అంత్య ప్రయాణం చూసేటందుకు సిగ్నల్ ఆపరేటర్లూ వాళ్ళూ సిద్ధంకావడం మొదలుపెట్టారు. నేను రేడారూ, డైనమో మొదలైనవన్నీ పనిచేస్తున్నట్లు ఇంకోసారి టెస్ట్ చేసి చూసుకొన్నాను. క్రింది కంపార్ట్‌మెంటంతా గాలిదూరకుండా గట్టిగా ఉన్నట్లుకూడా సరిచేసుకున్నాను. 10-30 అయ్యేసరికి మాకు కావలసినవన్నీ వచ్చినట్లు నిశ్చయం చేసుకొని రాకెట్ తలుపు బంధించివేశాను. లోపల ఏర్ కండిషనింగ్ చేసే మిషన్లూ, పీడనశక్తిని సరిచేసే మిషనూ పనిచేయించాను సింగ్


# బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్,

స్థాపితం : 1908.

| | | |
|---|---|---|
| అనుమతించిన మూలధనం | రు. | 2,40,00,000 |
| జారీచేసిన చందా వేయబడిన మూలధనం | రు. | 2,00,00,000 |
| పిలువబడి, చెల్లింపబడిన మూలధనం | రు. | 1,00,00,000 |
| రిజర్వునిధులు యితర రిజర్వులు | రు. | 1,28,00,000 |

విదేశీయ బ్రాంచీలు:- దార్-ఇస్-సలాం - కంపాల, - మొంబాసా - నైరోబి.
లండన్ ఆఫీసు:- 108, ఓల్డ్ బ్రాడ్ స్ట్రీట్, లండన్ ఇ. సి. 2.

దక్షిణ ఇండియా బ్రాంచీలు:

ఆల్వే, బెంగుళూరు, కొచ్చిన్, కోయంబత్తూరు, గుంటూరు, హైదరాబాదు, సికిందరాబాద్, మద్రాసు. (జార్జిటౌన్, త్యాగరాయనగరు, మైలాపూర్.)

ప్రపంచంలోని ప్రధాన నగరాలన్నింటిలో కరస్పాండెంట్లు గలరు.

కొద్దికాలపు పెట్టుబడులు, 1 నెలనుండి 12 నెలల వరకు డిపాజిట్లు, ఆకర్షణీయమైన రేట్లలో అంగీకరింపబడును.

సేవింగ్స్‌బ్యాంకు అకౌంట్లమీద సాలుకు 2½% వడ్డీ యివ్వబడును.

మా 5 సం॥ల క్యాష్ సర్టిఫికేట్లు సాలుకు 3¾% చక్రవడ్డీతో తిరుగు యివ్వబడును,

కె. గోపాలరావు, మేనేజరు, మద్రాసు. | ఎన్. ఎం. చోక్సీ, జనరల్ మేనేజరు.

# ★ చంద్రలోకయాత్ర ★


ఈలోగా. మాకున్న గడియారాలన్నింటినీ సరిగ్గాచూసుకుని 11-30 అవగానే జెట్ దాగా చిక్కపడేందుకు మరతిప్పి, సింగ్ నీ, లాల్ నీ బెల్టులు కట్టుకోమన్నాను. లాల్ తన కళ్లకి గంతల్నీ, చెవుల్లో దూదినీ పెట్టమని అడిగాడు. అలాగే చేశాను. ఒక్కసారిగా సెకండుకు ఏడున్నరమైళ్ళ వేగంతో రాకెట్ బయలుదేరే ఘంగారులో నాలిక పళ్ల మధ్యపడి తెగకుండా ఉండేటందుకు సింగుకీ, లాల్ కీ చెరో పెన్సిలా నోట్లో పెట్టుకోమని ఇచ్చాను. సింగు విషాదంగా చిరునవ్వు నవ్వి, ఆ పెన్సిల్ తీసుకున్నాడు. నేను జెట్ ని అతి వేగంగా బహిర్గతంచేసే మర పక్కనున్న సోఫాలో నన్ను గట్టిగా సీట్ కి కట్టేసుకున్నాను. ఈ లోపునే ఒక్క ఊపుతో పొడవకుండా ఉండేటందుకు రేడార్నీ, డైనమోనీ, తక్కిన అన్నింటినీ, (ఒక్క పీడన శక్తి మినహాతప్ప) బంధించి వేశాను. పెన్సిల్ ని పళ్ళమధ్య కరుచుకొని టైమ్ చూశాను. 11-58 ఐంది. ఎదురుగా ఉన్న గాజు కిటికీలోంచి దూరంగా మాకేసే చూస్తున్న జనసమూహానికి కళ్లతోనే వీడ్కోలిచ్చాను. దాంట్లోనే లీలగా కనిపిస్తున్న భూమాతవద్దకూడ సెలవుతీసుకున్నాను భయంతో లాల్ వణికిపోతున్నాడు. సింగు నిమీలిత నేత్రాలతో రాకెట్ పైకప్పు చూస్తున్నాడు. అప్పుడు 11-58. మరవైపుకి నా చేతులు వెళ్తున్నాయి. నవనాడులూ క్రుంగి పోతున్నట్లుంది. క్షణ క్షణంగా 12 సమీపిస్తోంది. మానవ సహజమైన భయశక్తి హృదయాన్నాక్రమించుకొని చేతికి పకళ్ళు చేస్తోంది. కాని తప్పదు. నేను భూమినివదిలి పోదల్చిందే అయితే చంద్రలోకానికి, లేక యమసదనానికి! పెద్దముల్లు, చిన్నముల్లు సెకండ్లముల్లు 12 వద్ద కలవగానే చెయ్యి, ఒక్కసారిగాదాని మర నొక్కేసింది. ఘోరమైన ధ్వనితో చెవులు గింగురుమన్నాయి! కళ్ళుబైర్లు కమ్మేశాయి! నోట్లోని పెన్సిలు ఘటుక్కున విరిగిపోయి అలాగే పడిపోయాను!

## 3

కళ్ళు తెరవగానే గడియారం వైపు దృష్టి మళ్లింది. 12-5. అంటే భూమినివిడిచి అప్పుడే 2250 మైళ్ళు వచ్చేశామన్నమాట! అంటేభూవాతావరణందాటేశామన్నమాట! ఒక్క ఊపులో బెల్టులు ఊడదీసుకుని లేచి నుంచున్నాను. సింగుఇంకానిమీలిత నేత్రాల్తో అలా చూస్తూనే ఉన్నాడు! లాల్ ఇంకా వణుకుతూనే ఉన్నాడు. త్వర త్వరగా వాళ్లిద్దర్నీ కూడా లేవదీశాను. సింగు నన్ను కౌగలించుకుని "ఐతే మనం నేలమ-కావల్లేగా" అన్నాడు. 'ఇప్పటికింతే లాల్! వని చూడు' అని చెప్పిత్వరత్వరగా రేడార్ ని తిప్పి, స్పీడ్ మీటర్ వంక దృష్టి మరలించే సరికి ప్రాణం పోయేటంతపనైంది.

ఆకర్షణశక్తి ఎదురురావడంవల్ల సెకండుకు $7\frac{1}{2}$ మైళ్లతో బయలుదేరిన మా రాకెట్ వేగము ఇప్పుడు సెకండుకి 8 మైళ్లకి దిగి పోయింది. ఇంతలో రేడారులోంచి సిగ్నల్స్ వస్తున్నాయని తెలిసి, 'కోడ్' గుర్తుల ద్వారా భూమిమీది ఆపరేటరుని మా రాకెట్ వేగం తగ్గిపోయినట్లూ, మళ్ళీ క్రిందికంపార్టుమెంటుని జెట్ తో నింపి చిక్కబరచడానికి ప్రయత్నిస్తున్నట్లూ తెలియబరిచి, చంద్ర మండలానికి చేరాలంటే ఏ దిక్కుగా వెళ్ళవలసిందీ తెలియజేయవలసిందిగా కోరాను. నే నిచ్చిన సిగ్నల్ నుబట్టి మేమెంత దూరంలో ఏ వైపున ఉన్నామో వాళ్ళకి తెలుస్తుంది కాబట్టి, మా రాబోవు కార్యక్రమాన్ని వాళ్లే చెప్పగలగాలి. ఒక రెండు నిమిషాల్లోగా మా దిక్సూచి పనిచేస్తోందా అని అడిగాడు ఆపరేటర్. వాతావరణ పరిధిని దాటేయడంవల్ల అయస్కాంతము దాని దిక్సూచిత్వాన్ని కోల్పోయింది. ఈవిషయం తెలియచేయగానే మే మిప్పుడు వస్తున్న దిక్కుకి ఎడమవైపు మూలగా నలభై డిగ్రీలకోణంలో రాకెట్ ని తిప్పి సెకండుకు $7\frac{1}{2}$ మైళ్ల వేగంతో వెళ్తే ఇంకో $7\frac{1}{2}$ గంటల్లో చంద్రమండలాన్ని చేరగలమని చెప్పాడు ఆపరేటర్.

ఈ సంభాషణంతా జరిగేసరికి దాదాపు ఇంకో 10 నిమిషాలు పట్టింది. ఈలోగా మా రాకెట్ వేగం చాలావరకు తగ్గిపోయి సగటు వేగంతో భూప్రదక్షిణం చేయడానికి సిద్ధపడుతున్నట్లు కనిపెట్టాను. మా రాకెట్ లోని జెట్ మళ్లీ చిక్కబడడానికి ఇంకో రెండునిమిషాలు పడుతుంది. కాని ఏం చెయ్యగలను! ఈలోగా మా రాకెట్ తన ప్రదక్షిణాన్ని మొదలుపెట్టి దాదాపు 250 మైళ్ళు ఎడమవైపుగా వచ్చేసింది. ఈసాటికి లాల్ కొంచెం కుదుటబడి విషయం తెలిసికొని తనకున్న గణితశాస్త్ర ప్రావీణ్యం వల్ల రాకెట్ ని ఎడమమూలగా 15 డిగ్రీలు తిప్పితే చాలన్నాడు. వెంటనే రాకెట్ ముఖాన్ని 15 డిగ్రీలకు తిప్పి, మా వాళ్ళిద్దర్నీ మళ్ళీ కట్టేసుకోమనిచెప్పి, నన్ను నేను బంధించివేసుకుని జెట్ పూర్తిగా నిండగానే సెకండుకు $7\frac{1}{2}$ మైళ్లతో బహిర్గతం చేశాను. ఈ సారి నాకు వణుకూ రాలేదు; సింగుకి నిమీలిత నేత్రాలూ పడలేదు. లాల్ కళ్లకి గంతలు కట్టుకోనూ లేదు. రాకెట్ వేగం సమంగానే మేము కష్ట



అని లేచి కూర్చున్నాము. నేను ...గా కిటికీవద్దకువెళ్ళి దృశ్యం చూడడం మొదలుపెట్టాను. అంతా శూన్యంగా ఉంది. మా స్పీడో మీటర్ తిరగడం తప్పిస్తే అసలు మేం కదులుతున్నామా అనిపించింది. భూమి కనిపిస్తుందేమో అని ఆత్రంగా అన్నిదిక్కులూ చూశాను గాని ఎక్కడా ఫికరులేదు. ఇంతలో సింగు నా పక్కకివచ్చి 'రాకెట్ తలుపు తెరిస్తే ఏమవుతుంది' అని అడిగాడు. 'ఇప్పట్లో తెరిస్తే బయటంతా శూన్యంగానూ నిష్పీడనంగానూ ఉంటుంది గాబట్టి లోపలి గాలంతా ఒక్కసారిగా బయటికి వెళ్ళడానికి ప్రయత్నించడంవల్ల రాకెట్ పేలిపోవచ్చు. కాబట్టి మనమంతా స్పేస్ సూట్ కి బయట అదనంగా గాలి సంచులు తగిలించుకుని, రాకెట్‌లోని ఏర్ కండిషనింగ్ మిషనుని సమపీడన శక్తికలిగించేయంత్రాల్ని ఆపివేసి తలుపు తెరవవచ్చు. బయట ఎటువంటి ఆకర్షణా ఉండదు కాబట్టి జోళ్ళకి అయస్కాంతాల్ని తొడగడం చేస్తే మనం కూడా బయటకు వెళ్ళవచ్చు, అని చెప్పాడు వెనకనుంచి లాల్. అలాంటి జోళ్లు రాకెట్‌లోనే ఉండడంవల్ల మేమంతా వాటిని తొడుక్కుని, గాలిసంచులు చుట్టూ బిగించి కట్టుకుని రాకెట్‌లోని యంత్రాల్ని ఆపేశాము. అలా చేసేసరికి మా బరువులన్నీ దూదిలా తేలికయిపోయినట్లయి మేము ఎక్కడికో తేలిపోతున్నామా అనిపించింది.

నెమ్మదిగా రాకెట్ తలుపు తెరుచుకొని ఇవతలికి వచ్చాము. మా రాకెట్ నిజానికి చాలా వేగంతో వెళ్తున్నా అసలు ఎక్కడికీ కదలకుండా నిస్తబ్దంగా ఉన్నట్లుంది. రాకెట్ బయట ఉన్న ఇనుప రజనుకి మా అయస్కాంతాలు అంటిపెట్టడంవల్ల మేమీ దానికి అంటుకుపోయి ఉన్నాముగాని, గాలిలోని దూదిపింజల్లా అల్లల్లాడి పోతున్నట్లుంది. సరిగ్గా మాకు వెనకగా అఖండమైన వెలుతురుని విరజిమ్ముతున్న భూమి కనిపించింది! దాదాపు ఐదు వేల మైళ్ళ దూరాన్న ఉన్నా మేమా భూమియొక్క గోళత్వం మాకు గోచరించింది. కాని మేము చూస్తున్నదే ప్రదేశమో ఏమిటో ఏమీ అర్థం గావడం లేదు, వెలుతుర్ని విరజిమ్ముతున్న పెద్ద గోళాకారపు విద్యుద్దీపంలా కనిపించింది భూమి అక్కడికి. సూర్యుని వేడిమిని ఆపడానికి ఏ గాలీ లేక పోవడంవలన ఆ వేడి అతితీక్షణంగా తగిలి మా గాలి సంచులకున్న రబ్బరు కరిగిపోడం మొదలు పెట్టింది. ఇంకో సేపుంటే మేము గూడా మాడి పోతామేమో నన్న భయంతో, త్వరత్వరగా లోపలికివెళ్లి తలుపులు వేసేసుకున్నాం. లోపల గూడా మహా వేడెక్కి పోవడంవల్ల వెంటనే మా యంత్రాలన్నిటినీ తిప్పిన పదినిమిషాలదాకా మేము తాపి పడలేక పోయాం. మేముచూసిన విషయాలన్నీ రేడారులో క్రింది వాళ్లకి తెలియజేసి కాలంలెక్క పెడుతూ కూర్చున్నాము.

## 4

నెమ్మదిగా సెకండ్లు, నిమిషాలు దొర్లి గంటల్లోకి మారుతున్నాయి. వాతావరణాన్ని దాటిన మొదటి రెండు మూడు గంటల్లోను మా ప్రాణాలు ఉగ్గపట్టుకు కూర్చోవలసి వచ్చింది. భూ ప్రదక్షిణం చేస్తున్న నాలుగైదు ఉల్కలు మాకు చాలా దగ్గరలోనే తారసపడ్డాయి. వాటికి మా రాకెట్ గుద్దుకోకుండా ప్రయాణం చేయడం మా అదృష్టమనే చెప్పాలి. మేము


# ఇవే మీకు మా సంక్రాంతి కానుకలు

—మా నూతన చిత్రాలు—... — విడుదలకు సిద్ధముగా నున్నవి— ... —మా నూతన చిత్రాలు—

అశోక్ పిక్చర్స్ వారి
"రాగిణి"
అశోక్, కిషోర్, పద్మిని.
మ్యూజిక్ : O. P. నయ్యర్.
*—*—*
దీప్ & ప్రదీప్ వారి
"పోలీస్"
ప్రదీప్, మధుబాల, కదీర.
మ్యూజిక్ : హేమంతకుమార్.
*—*—*
దీప్ & ప్రదీప్ వారి
"ఏక్ షోలా"
ప్రదీప్, మాలాసిన్హా, సులోచన.
మ్యూజిక్ : మదన్ మోహన్.

శ్రీ పిక్చర్స్
"బందీ"
అశోక్, కిషోర్, బీనా.
*—*—*
దీప్ & ప్రదీప్ వారి
"ఏక్ ఝలక్"
ప్రదీప్, వైజయంతీమాల.
*—*—*
డీలక్స్ ఫిలిమ్స్
"న్యూ ఢిల్లీ"
కిషోర్, వైజయంతీమాల.
*—*—*
విశ్వభారతివారి
"బసంత్‌బహార్"
నిమ్మి, భరత్ భూషణ్.

సర్దార్ పిక్చర్స్
"పాతాళపరి"
షకీల, జైరాజ్, కుంకుం.
ట్రిక్ సీన్స్ : బాబూభాయిమిస్త్రీ.
*—*—*
శ్రీ జేబీ వారి
"చమక్ చాందిని"
షకీల, మహిపాల్
*—*—*
కుమార్ మూవీస్ వారి
"కమాండర్"
రంజన్, నిగార్, హెలెన్.
మ్యూజిక్ : చిత్రగుప్త

విడుదలకు సిద్ధముగానున్నది: పీపుల్స్ ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి
"పల్లెటూరు"
రామారావు, సావిత్రి, రంగారావు. డైరెక్షన్ : తాతినేని ప్రకాశరావు.

భారత్ పిక్చర్సు
(స్థాపకులు: శ్రీ B. A. సింగం)

విజయవాడ-2
గుంటకల్

NVKR-VJA

మన్నిక,
నాణ్యత కల్గిన
"డన్‌లప్ పిల్లో"

సకలవిధముల
ఉపయోగపడు
'స్టీల్‌మాస్టరు'

* దిండ్లు
* కుర్చీ కారుసీటులు
* పరుపులు

* మడతకుర్చీలు
* టేబుల్సు
* పడకకుర్చీలు

ఫైబరు & లెదరు సూటుకేసులు, సంచులు, కాన్వాస్ సంచులు,మరియు ఎలక్ట్రికల్ టేబుల్ & సీలింగుఫానులు 'ఎయిక్‌పిల్లోస్', సరసమైన ధరలకు దొరకును.

స్టాకిస్టు:- ప్రభాత్ ఏజన్సీస్
గవర్నరుపేట, విజయవాడ - 2.
ప్రొప్రయిటరు:- మాలెంపాటి శ్రీరాములు

NVKR'

చిట్టి చిట్టి బాలలకు అందమైన పుస్తకాలు

| | | | రు॥న. పై॥ |
|---|---|---|---|
| మామ కథలు | (కథలు) | పార్ల చిరంజీవి | 0 75 |
| నీతి కథానిధి | ,, | ,, | 0. 30 |
| గులాబీ బాల | ,, | అమర్ సుందర్ | 0. 62 |
| దివ్రాణి | ,, | పురాణం | 0. 50 |
| పుట్టినరోజు | ,, | పాపాయి | 0. 62 |
| వనభోజనం | ,, | మధురాంతకంరాజారాం | 1. 50 |
| బాల కథామాల | ,, | బి. లక్ష్మీకాంతమోహన్ | 1. 37 |
| కొండె కిష్టు | ,, | వివిధ రచయితలవి | 0 62 |
| చిలక చదువు | ,, | ,, | 0. 62 |
| కొయ్య గుర్రం | (నాటికలు) | రోహిణి | 0. 75 |
| నాగులు | ,, | వివిధ రచయితలు | 0 75 |
| అందాల పాప | (పాటలు) | మధురాంతకంరాజారాం | 0. 62 |
| పాపల్లారా | ,, | సమతారావు | 0. 62 |
| బుజ్జిబాబు | ,, | అద్నుమిల్లి | 0. 62 |
| సజ్జన గూళ్లు | ,, | తాళ్లపూడి వెంకటరమణ | 1. 00 |

ప్రచురణకు!

విశాలాంధ్ర ప్రచురణాలయం,
విజయవాడ-2.

పీపిల్స్ బుక్ హౌస్,
నిజాం షాహి రోడ్, హైదరాబాద్.

# చంద్రలోకయాత్ర

చాలా వేగంతో దూసుకుపోవడంవల్ల అవి పెద్దగా, గుండ్రంగా ఉన్నాయనే విషయం తప్ప ఇంకేమీ గమనించడానికి వీలులేక పోయింది. ఒకటి మాకు చాలాదగ్గరలో సే తారసపడడంవల్ల దాని ఆకర్షణతో మా రాకెట్ రెండు డిగ్రీల దిక్కు మార్చి వేసింది. దాన్ని వెంటనే సరిదిద్దుకున్నాము.

నేను రెండోసారి జెట్ వదిలాక రాకెట్ చాలావరకు సమవేగంతోనే నడిచింది. కాని ఇంకా ఆకర్షణకి ఉండడంవల్ల సెకనుకి ఒకమైలుదాకా పోగొట్టుకుంది. మా టైమ్ ప్రకారం 7-45 అయేసరికి రాకెట్ వేగంలో మార్పువచ్చిందని గ్రహించి, త్వరత్వరగా యంత్రాలు ఆపివేసి బయటకువెళ్ళి చూసేసరికి మాకు అల్లంత దూరంలో పెద్దగోళాకారం కనిపించింది. వెంటనే లోపలికి వచ్చేసి సింగునీ, లాల్‌నీ మళ్ళీ కట్టేసుకోమని చెప్పి, నేనుకూడా కట్టివేసుకుని స్పీడోమీటర్ వంక చూశాను సెకనుకి 8½ మైళ్ళ వేగం వస్తోంది. వెంటనే నెమ్మది నెమ్మదిగా రాకెట్‌ను వెనక్కి తిప్పడం మొదలుపెట్టాను. పక్కనే క్రింది కంపార్ట్‌మెంట్‌ని జెట్‌తో నింపే మరని కూడా తిప్పేశాను. రాకెట్ పూర్తిగా వెనుతిరిగేటప్పటికి మా వేగం సెకనుకి 10 దాకా వెళ్ళింది. దాదాపు చంద్రమండల అవధిని సమీపించామని తెలుసుకుని జెట్‌ని బహిష్కృతం చేశాను, సెకనుకి 7½ మైళ్ళ వేగంతో - ఒక రెండు మూడు నిమిషాలదాకా ఓ బ్రహ్మాండ ప్రళయంలో ఉన్నామా, అనిపించింది. కాని తర్వాత స్తిమితపడింది రాకెట్. ఐతే ఒక పెద్ద చిక్కువచ్చింది. మా రాకెట్ ప్రస్తుతం ఎంత వేగంతో చంద్రమండలంవైపు వెళ్తోందో తెలియలేదు. ఏమాత్రం అజాగ్రతతో ఉన్నా అతి వేగంతో చంద్రమండల తలంపై కొట్టుకుని భస్మీపటలమైపోతుందేమోననే ఆదుర్దా నన్ను క్రుంగతీయడం మొదలుపెట్టింది. పోనీ కట్టువిప్పుకొని కిటికీవద్దకు పోయిచూద్దామా అంటే, మా రాకెట్ ప్రస్తుత పరిస్థితిలో ఆపనిచేస్తే బంతిలాగా పుటికీలు వేయవలసి వస్తుందేమోనని భయంవేసింది. రాకెట్‌ని సెకనుకి 7½ కన్నా ఎక్కువ వేగంతో నడపవచ్చునుగాని, ఏమాత్రం గోడలో బలహీనత ఉన్నా క్రిందిభాగం పేలిపోతుంది. ఇంతలో హడలిపోతూ లాల్ రాకెట్టు మండిపోతోందని అరిచాడు. ఈమాట వినగానే నా మనసులో సంతోష విచార చిహ్నాలు సమంగా తలెత్తాయి. , వాటిని అవతలకు నెట్టి, దేవుడిమీద భారంవేసి ఇంకా

మిగిలివున్న జెట్‌ని గంటకి 12 మైళ్లతో ఆవలకి తోశాను. ఇంకొక రెండు నిముషాలవరకు మళ్లీ మహాప్రళయం అనుభవించాం. బయట మంటలుచల్లారిపోయాయి. కొంచెం పరిస్థితి చల్లబడగానే త్వరగా బంధాలు విప్పుకుని జెట్‌ని మళ్ళీ నింపడానికి మిషన్‌తిప్పి కిటికీవద్దకు పరుగెత్తాను. ఇంకో రెండు మూడు మైళ్ళలోగా చంద్రమండలం కనిపిస్తోంది. రాకెట్ అతి నెమ్మదిగా వలా పోగా క్రిందికి దిగుతోంది. ఈ లోగా సింగూ, లాల్ కూడా నా పక్కకి చేరి 'చంద్రమండలం చేరేశాం' అని ఉవ్వెత్తున అరిచారు. వాళ్ళని మందలించి కట్టుకునే కూర్చోమని చెప్పి కిటికీలోంచి క్రిందివైపు చూస్తూ నిలుచున్నాను. కొంచెం మళ్ళీ వేగం హెచ్చింది అని అనుమానం తగలగానే చాలా పాదుగా జెట్‌ని బహిష్కృతం చేయసాగాను. జెట్‌ని నా కంట్రోల్లోనే పెట్టుకుని వేగాన్ని హెచ్చిస్తూ, తగ్గిస్తూ రాకెట్‌ని క్రిందికి దిగడికి ఫుటికేలు కొడుతూ మా గడియారంలో సరిగా 10.00 గంటలు అయేసరికి చంద్రమండలంమీద రాకెట్ దించాను.

## 5

దాదాపు 7-45కి మా రాకెట్ వేగం హెచ్చి సిగ్నల్స్ ఇచ్చినప్పటినుంచీ ఇంతవరకూ భూమికి మాకూ మాటలు లేవు. చంద్రమండలంలో రాకెట్ దిగగానే రేడార్ ద్వారా మేము సుఖంగా చంద్రుడి సమీపానికి చేరినట్లు తెలియబరిచాం. వారినుండి వచ్చే అభినందనల్ని స్వీకరించేసరికి మాకెంతో సంతోషమూ, గర్వమూ కలిగాయి. మేము ముగ్గురమూ కూడా బయటికి వెళ్ళబోతున్నామనీ, ఎప్పటి విషయాలు అప్పుడు రేడార్ ద్వారా ప్రతీ మూడునాలుగు గంటలకు తెలియబరుస్తామనీ, తెలుసుకోగలిగినన్ని విషయాలు తెలుసుకొని వీలైనంత త్వరలో వెనక్కి వస్తామనీ తెలియబర్చాను. ప్రస్తుతం అక్కడ ఎండా లేక చీకటా అన్న ప్రశ్నకి కిటికీలోంచి చూసి నీరెండలాగా ఉన్నదని సమాధానం చెప్పాను. కిటికీలో నుంచి ఏమన్నా విషయాలు తెలుస్తున్నాయా అనే ప్రశ్నకి, కిటికీకి దాదాపు అరమైలు దూరంలో పెద్దకొండలాగా కనిపిస్తోందనీ, కనిపించినంతవరకూ నేలంతా బోడిగాను, రాళ్ళురాళ్ళుగానూ, పెళ్ళలుపెళ్ళలుగానూ ఉందని తెలియబర్చాను. అక్కడేమైనా వాతావరణంలో ఉండే లక్షణాలు కనిపిస్తున్నాయా అనే ప్రశ్నకి, అలాంటి లక్షణాలేమీ కనిపించడంలేదనీ, కాని మా రాకెట్ వెనక్కి అతివేగంగాదిగుతున్నప్పుడు మంటలు వచ్చాయనీ, ఏదోవిధమైన వాయువుఉండి ఆ ఘర్షణకి మంటలు రావలసిందేతప్ప ఇంకో అవకాశంలేదని, అందువల్లే మా రాకెట్ మండిపోయేదేమో మేమేమైపోతామో అన్న భయముకన్నా ఏదో ఒకవాయువుఉందన్నే అన్నధైర్యంతో నాకు సంతోషమే ఎక్కువైనట్లూ చెప్పాను.

నేను రేడార్ని మూసి ఇవతలికి వచ్చేసరికి సరిగా రాకెట్ తలుపు తెరవబోతున్నాడు. అతన్ని ఖంగారుగా ఆపాను. 'ఏం' బయటేమో గాలి ఉంటుందన్నావుగా, తెరిస్తే ప్రమాదమేమిటి' అన్నాడు. గాలి అనేది ఉన్నా అది చాలాతక్కువగాను, దాదాపు నిష్పీడనంగానూ ఉంటుందనీ, అందువల్ల యంత్రాలు ఆపకుండా తలుపుతీయడం ప్రమాదమేనని చెప్పాను. మేము స్పేసుసూట్లు విప్పేసి గాలిసంచీలతో వున్న కప్పుకుని ఆక్సిజన్ సిలిండర్లు వీపుకి కట్టుకుని ముసుగులతో మొహాలు కప్పేసుకున్నాం. ఒకరితో ఒకరు మాట్లాడుకోడానికి మాస్కుల్లోనే మైకులుపెట్టుకొని వైరుతో తక్కిన ఇద్దరి మాస్కుల్లోకి కలిపాను. మేము బయలుదేరుతోంటే తుపాకి తీసుకురానా అని అడిగాడు సింగు. అతన్ని తుపాకీతీసుకోమని, మాకిచ్చిన వస్తువుల్లో కెమేరాలు, ఫిల్ములు ఉన్నట్టు కనిపెట్టి చేతో కెమేరా లోడ్ చేసుకుని బయలుదేరాం.

మేము రాకెట్‌లోంచి దిగగానే ఒకసారి చుట్టూ చూశాను. మేము ఒకలోయలో దిగాం. అన్నివైపులా నూడులు తేలిన కొండలే. నేలంతా పెళ్ళలు పెళ్ళలుగా ఉంది. కాని చాలా గట్టినేల. గునపాలకి కూడా స్వాధీనంఅయేటట్లు లేదు. మా రాకెట్ దిగిన ఒకఇరవై చదరపు గజాలు తప్ప తక్కిన నేల ఏమాత్రమూ చదునుగా లేదు. ఆకాశంలో పడమటి దిక్కుగా భూమి తెల్లగా కనిపిస్తోంది. తూర్పున సూర్యుడు అతితీవ్రంగా ప్రకాశిస్తున్నాడు. కొంచెంసేపటిలోనే ఇక్కడ సూర్యుడు మామూలుగా తూర్పునే ఉదయిస్తాడనీ, భూమిమాత్రం పడమట ఉదయిస్తుందనీ, ఇవాళ భూమిలో పూర్ణిమ కాబట్టి ఇక్కడ అమావాస్యనీ, అయినా భూమి చాలాపెద్దదవడంవల్ల పూర్తిగా మాయమవకుండా తెల్లగా కనిపిస్తోందని గ్రహించాను.

మాచుట్టుపట్ల ఎక్కడా ప్రాణి సంచలనం ఉండేటట్లు కనిపించలేదు. ఏదోగాలి ఉండనేతప్ప ఏగాలుందో తెలుసుకోవాల్సి ఉంది. నేను అగ్గిపుల్లతీసి గియ్యగానే మండబోయి ఆరిపోయింది. దీనినిబట్టి ప్రాణవాయువులేదని అర్థమైంది. ఎక్కడా గాలిలోగాని, నేలలోగాని తేమ కనిపించలేదు. కాబట్టి ఉదజనికూడా ఉండడానికి ఆస్కారంలేదు. ఎందుకయినా మంచిదని లాల్‌ని రాకెట్లోకి వెళ్ళమన్నం ఎక్కడైనా జారికే చూసి నీటిలో కరగజేసి తీసుకు రమ్మన్నాను. వెళ్ళిన ఐదు నిమిషాల్లో సున్నపు తేటతో దిగివచ్చాడు లాల్. ఒక తేటకీని బద్దలుగొట్టి దాని గోడకున్న సున్నాన్నిగీసి నీటిలో కరగబెట్టాడుట. రాకెట్ ఇవతలికి రాగానే సున్నపుతేట పాలలా తిరిగిపోయింది. అంటే ఇక్కడి వాయువు బొగ్గుపులుసు గాలన్నమాట. కాని ఆకాశంలో ఎక్కడా మబ్బులు లేవు. దీన్నిబట్టి ఇదైనా చాలా తక్కువగా ఉండాలని తేలింది.

ముగ్గురమూ కలిసి ఎత్తు తక్కువగా ఉన్న ఒక కొండకేసి నడవ నారంభించాం. చంద్రగోళం భూమి కన్నా చిన్నదై ఆకర్షణ తక్కువవుండడం చేతనో లేక మా చుట్టూ గాలి సంచులలోని గాలి బొగ్గుపులుసు గాలి కన్నా తేలికవడం వల్లనో మేము నడుస్తోంటే తేలిపోతున్నట్లు, తూలిపోతున్నట్లు అనిపించింది. దానికితోడు నేలంతా మొనదేలిన రాళ్ళు ఈవలికి వచ్చి

(95-వ పేజీ చూడండి)

ఆనందకరమైన "సంక్రాంతి" పండుగ శుభసమయమున
మా ప్రకటనదార్లకు, శ్రేయోభిలాషులకు అభివందనములు.

"NVKR"

నిమ్మగడ్డ వెంకటకృష్ణారావు

న్యూస్ ఏజంట్సు:
ఆంధ్రపత్రిక, టైమ్స్ ఆఫ్ ఇండియా, చందమామ, భవాన్స్‌జర్నల్
పార్కురోడ్ .... విజయవాడ.
ఫోన్ నెం. 191

# ★ చంద్రలోకయాత్ర ★

(12-వ పేజీ తరువాయి)

ఉండడంవల్ల ఎంత జోళ్ళు వేసుకున్నా నడవడం మహా కష్టతరంగా ఉంది. ఎలాగైతేనేం కొండ ఎక్కేసరికి మా ఎదురుగా అంతంలేని చదును నేల కనిపించింది. గాలిపల్చనవడంవల్ల సూర్యుడు కాంతి మాత్రం ఇస్తున్నాడు. ఈ సూర్యకాంతిలో అక్కడక్కడ నేల మిలమిలా మెరుస్తున్నట్లు కనిపించేసరికి నా మనసులో అంతకుముందే నేలని వల్లరంగు లీలగా ఉన్నట్లు కనిపెట్టినప్పుడు కలిగిన కొన్ని ఊహలు బలవత్తరమైనాయి. ఇనుమడించిన ఉత్సాహంతో కొండదిగి మైదానంపైకి పరుగెత్తాను. నా వెనకనే లాల్, సింగుకూడా వచ్చారు. నేలపైవంగి జాగ్రత్తగా పరిశీలించాను. అక్కడక్కడతప్ప, మెరుస్తున్న నేలఎక్కువగా అగుపడలేదు. కాని నేలంతా తేనెగూడు మాదిరి, రంధ్రాలతో కప్పబడి ఉన్నట్లు గమనించాను. సింగూ లాలూ నా చర్యలేమీ చూడకుండా కనిపించినంతా ఫోటోలు తీసేస్తున్నారు వరసగా.

దాదాపు ఆమైదానంమీద మూడుమైళ్ళు నడిచేసరికి మళ్ళీ కొండలు కనిపించాయి. ఇక్కడి కొండలు నేలలోంచి పొడుచుకొచ్చినట్లు కనపడ్డాయి. మాకు కనిపించినంతమట్టుకు నేలంతా ఒక మాదిరిగా ఉంది. మిట్ట ప్రదేశాలన్నీ సూదులు తేలి, నేలలోంచి పొడుచుకొచ్చిన రాళ్ళతోనూ, పల్లపు నేలంతా చదునుగా అక్కడక్కడ మెరుస్తూ చిన్న చిన్న రంధ్రాలతో కప్పబడీ ఉన్నాయి. మేము మూడు గంటలు తిరిగే సరికల్లా సూర్యుడు పడమట దిక్కుకి వచ్చేశాడు. ఇంక రాత్రి, అపరిమితమైన చలీ ప్రారంభమౌతాయని తెలుసుకొని అతి త్వరగా రాకెట్ చేరుకున్నాము. భూమి కన్నా వేగంగా చుట్టు తిరగడంవల్ల భూమి చుట్టూకూడా తిరగడంవల్ల ఇక్కడి పగలు ఆరుగంటలకన్నా ఎక్కువుండదనీ, రాత్రి పదిగంటలదాకా ఉండవచ్చునీ అంచనా వేశాను.

రాకెట్ చేరగానే లాల్ రేడారు తిప్పి అప్పుడే మాకు చంద్రుడంటే విసుగు పుట్టినట్లు, తర్వాత రోజు తీసినన్ని ఫోటోలు తీసి సాయంత్రానికల్లా బయలు దేరి వచ్చేస్తున్నట్లూ చెప్పాను. తలుపులూ అవీ బంధించేసుకుని భోజనానికి కూర్చున్నాము. కాఫీ కలుపుకొని చేసుకుందామని పంచదార సీసా ఇవతలకి తీశాను. మేము రెండు మూడు సార్లు తలుపులు తెరవడం వల్ల వచ్చిన వేడికి పంచదార కరిగి, ఆ సమయంలో పీడనంకూడా లేకపోవడంవల్ల బిరడాగుండా ఇవతలికి రావడానికి ప్రయత్నించి, బిరడా రంధ్రాలగుండా పంచదార రాలేక నీరు మాత్రం ఆవిరి రూపాన్న వచ్చినట్లు చిహ్నంగా సీసాలోని పంచదార తెల్లని పొడిగా మారిపోయి, బిరడాపైన తేమగా ఉంది. ఇది చూడగానే నా గుండె ఆగిపోయినంత పనైంది. ఎంత ఆపుదామనుకున్నా నోట్లోంచి ఒక కేక వెలువడింది. తమాయించుకుని ఆశ్చర్యంతో చూస్తున్న సింగుకీ, లాల్ కీ ఏదో సమాధానం చెప్పి, సోఫామీద మేను వాల్చి ఎప్పుడు తెల్లారుతుందా అని ఆత్రుతతో గడిపాను.

## 6

తెల్లతెలవారుతూండగానే లేచి త్వర త్వరగా తయారైపోయి సింగునీ లాల్ నీ లేపాను. వారు లేస్తూనే నా ముఖంలోని ఆవేదనని, ఉద్రేకాన్ని కనిపెట్టి ఏంజరిగిందని ఆత్రుతతో ప్రశ్నించారు. 'ఏంలేదు నేను ఇంకో అరగంటలో వస్తాను. ఈలోగా మీరు కూడా తయారవండి' అని చెప్పి, సుత్తీ, గొడ్డలి చేతితో పట్టుకొని ఇవతలికి వచ్చాను. ఇంకా సూర్యోదయం కాకపోయినా అప్పుడే వేడి మొదలుపెట్టినట్టుంది, రాత్రి చల్లదనానికి దాదాపు గట్టిపడిన బొగ్గుపులుసు గాలి కరిగిపోయి పొగలుపొగలుగా ఆకాశానికి లేస్తోంది. నేను అతివేగంగా చుట్టూవున్న కొండల్ని దాటి నిన్నటి చదునుప్రదేశాన్ని చేరి కొంచెం అనువుగానున్నచోట తవ్వడం మొదలుపెట్టాను. దాదాపు పదినిమిషాలు కష్టపడి ఒక పెద్ద పెళ్ళని పెళ్ళగించి పెద్ద పెద్ద అంగలతో రాకెట్ ని చేరాను. సింగూ, లాల్ తయారైపోయి నాతో మళ్ళీ క్రిందికి దిగారు. నేను తీసుకొచ్చిన పెళ్లలో గొడ్డలి, సుత్తి ఉపయోగించి ఒక పెద్ద రంధ్రం తయారుచేశాను. అగ్గిపుల్ల ఒకటి బయట గీయగానే ఆరిపోయింది. అప్పుడు అగ్గిపెట్టెనీ, పుల్లనీ రంధ్రంలో దూర్చి అగ్గిపుల్లని వెలిగించాను. ఆరిపోదామా, వద్దా అన్నట్లు ఆలోచిస్తూ మండింది అగ్గిపుల్ల. విజయగర్వంతో సింగుకేసీ, లాల్ కేసీ చూశాను. 'మాకేం అర్థంగావడంలేదు ఏమిటిది?' అని అడిగారు వాళ్లు.

"నిన్న మనం రాకెట్ దిగి నడుస్తూంటే నేలమీద నల్లనల్లటి చారలు చాలా ఉండడం మీరు చూసేఉంటారు. మొదట్లో చంద్రమండలం కూడా భూమిలాగానే ఇసుక మొదలైనవాటితో కప్పబడి ఉండాలి. కాని కాలక్రమేణా చంద్రమండలం చల్లారిపోయింది. ఈ సమయంలో లోపలి తేలికపదార్థాలన్నీ బయటకువచ్చేసి చల్లారిపోయి కుంచించుకుపోవడంలో హఠాత్తుగా గట్టిపడిపోయి ఉండాలి. ఈ తేలికపదార్థాలలో బొగ్గు ఒకటి. కాని ఇది హఠాత్తుగా గట్టిపడితే వజ్రం అయే అవకాశం ఉంది. అందుకనే నిన్న చారికలు చూడగానే చంద్రమండలపు నేలంతా వజ్రమయం అయి ఉండాలనుకున్నాను. నిన్న మనం కొండమీదినుండి చూసినప్పుడు చదును ప్రదేశమంతా మెరుస్తున్నట్లు కనిపించగానే నా ఊహ నిజమైందని అనుకున్నాను. కాని తీరా దగ్గరకి వెళ్ళిచూస్తే అక్కడక్కడ ప్రమాదవశాత్తు తప్ప వజ్రపునేల ఏమాత్రంలేదు సరికదా, రంధ్రాలతో గప్పబడిన నేల కనిపించింది. ఇలా ఎందుకు జరిగిందో నాకర్థం కాలేదు. కాని బయటికివచ్చిన తేలిక పదార్థాల్లో బొగ్గుని హరింపచేసే శక్తిగల ఏ కాల్షియమైనా ఉండి ఉండవచ్చునుకొని సమాధానపడ్డాను. కాని నిన్న రాత్రి మన పంచదార సీసా బిరడా పంచదారలో నీటిని ఆవిరిరూపంలో బయటికి పంపి పంచదారని అలాగే అట్టిపెటడం చూసేసరికి తటుక్కున ఒక ఊహ మెరిసింది. నేననుకొన్నట్లు నేలలో కాల్షియంలాంటి బొగ్గుని హరించే పదార్థమే గనక ఉన్నట్లయితే పై బొగ్గుపులుసుగాలి రంధ్రాల లోంచి క్రిందికి వెళ్తున్నప్పుడు దాంట్లోని బొగ్గునంతా హరించి స్వచ్ఛమైన ప్రాణవాయువుని లోపలికి పంపిస్తూ ఉండవచ్చు. ఇదేగనక నిజమైతే చంద్రమండలపు నేల లోపల జీవకోటి నివసించడానికి అవకాశం ఉంది. ఏవిషయమూ పరిశోధించకుండా మీతో చెప్పడం దేనికని ఊరుకున్నాను. ఇవాళ బయట వెంటనే ఆరిపోయిన అగ్గిపుల్ల ఈ పెళ్ళలోని సొరంగంలో మండినట్లు చూశాం. ప్రాణవాయువు లేందే ఏదీకూడా మండలేదుకదా. అంటే పెళ్ళలో నేను చేసిన సొరంగంలోకి పైనున్న బొగ్గుపులుసు గాలిలోంచి ప్రాణవాయువుని కొంచెం తీసి ఇచ్చిందన్నమాట, పెళ్ళలోని కాల్షియం. దీన్నిబట్టి మనం ఎలాగైనా చంద్రమండలపు నేలలోకి వెళ్లగలిగితే మనం కనివిని ఎరుగని కొన్ని వింతలు చూడగలమేమోనని ఆశగా ఉంది అని చెప్పాను. లాల్ కొంచెం భయపడినా మాతో రావటానికి సిద్ధపడ్డాడు. కాని లోపలికి వెళ్ళడం ఎలాగ? మా దగ్గర ఉన్న చిన్న పనిముట్లతో లోపలికి వెళ్ళడం ఈ జన్మలో సాధ్యంకాదు. ఏదో దారి వెతకాలి. దారి వెతకాలంటే నడకతో లాభం లేదు. వెంటనే హెలికాప్టరు స్పేరుపార్టుల

# ★ చంద్రలోకయాత్ర ★

కాశకం వచ్చాయి. ఎందుకైనా మంచిదని తీసుకువచ్చిన ఈ చిన్న హెలికాప్టరు మాకు ఎంత ఉపయోగం అవుతుంది అనే ప్రశ్న మమ్మల్ని బాధించింది. కాని ఇక్కడకూడా కొంచెం గాలనేది ఉండడంవల్ల భూమిలో దాదాపు మైలు ఎత్తు దాకా ఎగురకలిగేది ఇక్కడ ఒక ఫర్లాంగన్నా ఎగురదా అనిపించి హెలికాప్టరు భాగాల్ని క్రిందికి తీసుకువచ్చి బిగించాము. అది తయారయాక అతివేగంతో ప్రొపెల్ చేస్తే దాదాపు 200గజాల ఎత్తుదాకా ఎగరగలదని ప్రయత్నించి చూసి, రేడర్ లో మేము మళ్ళీ అవతలికి వెళ్తున్నట్టుమాత్రమే తెలియబర్చి, తలో తుపాకి, కెమెరా ప్రకాశవంతమైన టార్చిలైటూ తీసుకుని బయలుదేరాం. ఆ రోజంతా ఎంత తిరిగినా మాకు భూగర్భంలోకి చొచ్చుకుపోయే సొరంగాలుగాని, అగ్నిపర్వతపు రంధ్రాలు గాని అగుపించలేదు. అలసి, సొలసి నిస్పృహతో సాయంత్రానికి రాకెట్ చేరుకున్నాము. రాకెట్ చేరగానే మాదగ్గిరఉన్న చంద్రలోకపు ఊహామాత్రపు జియలాజికల్ పటాన్ని పరిశీలించి మేము ఇవాళ చూసినదంతా భూమికి కనిపించేభాగం మాత్రమేనని, భూమికి కనిపించని వైపున ఇంకా చూడవలసిఉందని గ్రహించి కనీసం ఇంకొక రోజైనా ఉండడానికి నిశ్చయించాము.

## 7

మేము చంద్రమండలం చేరిన మూడవరోజు, అంటే భూమిని విడిచిన 66 గంటల తర్వాత, ప్రొద్దున్నే బయలుదేరి వీలైనంత వేగంతో అతిజాగ్రతగా కొండల్ని గుట్టల్ని దాటుకుంటూ హెలికాప్టరు మీద మా రాకెట్ కి ఎడమవైపుగా బయలుదేరాము. మేము బయలుదేరిన రెండు గంటలలోగా భూమికి కనిపించని ప్రదేశాలుచేరినట్లు ఒకవైపుగా కనిపిస్తున్న పొడుగుపాటి పర్వతపంక్తిని చూసి కనిపెట్టాము. ఈ ప్రదేశం చేరిన కొంచెంసేపటిలోనే నాలుగైదు అగ్నిపర్వత రంధ్రాలు కానవచ్చాయి. బహుశః భూమికి కనిపించేవైపు చంద్రమండలం భూమియొక్క వేడివల్ల కొంచెం నెమ్మదిగా చల్లారడంవల్ల రంధ్రాలన్నీ పూడుకుపోయి ఉంటాయి. ఇదే నిజమైన ఊహ అని నిరూపించేందుకు ఈ వైపున వజ్రపునేల అవతలివైపుకన్నా కొంచెం ఎక్కువగా ఉన్నది. కాని మేము నిన్ననే అతికష్టంతో ఒక వజ్రపుపెళ్ళ పెల్లగించడంవల్ల ఇవాళ వజ్రాలమీద అనురక్తి పుటలేదు.

అగ్నిపర్వతపు కన్నాలకన్నా ఇంకో మార్గం లేదని గమనించి, తద్వారానే లోపలికి వెళ్ళడానికి నిశ్చయించుకుని కొంచెం పెద్దదిగా కనిపించిన ఒక పర్వతపు అంచున దిగాము. లోపలికి వెళ్ళడం ఎలాగా అనే ప్రశ్న వచ్చింది. ఇలాంటి అవసరం వస్తుందని గ్రహించకపోవడంవల్ల భూమినుండి మేము పొడవైన తాళ్ళు తెచ్చుకోలేదు. కాని మా చుట్టూ గాలిసంచులు వట్టంగా ఉండడంవల్ల కాలుజారినా కొంచెం నెమ్మదిగానే పడతాంకాబట్టి (చంద్రుడి ఆకర్షణశక్తి తక్కువ. దానికితోడు బొగ్గుపులుసుగాలికన్నా మామూలుగాలి కొంచెం తేలికకాబట్టి) మరీ పెద్ద దెబ్బలు తగలవు. అందువల్ల ధైర్యంగా వీలైనంతవరకు చేతులతో పట్టుకుంటూ బిలంలోకి వెళ్ళడమే మంచిదని నేనన్నాను. 'మరి మళ్లీ పైకి రావడమో' అన్నాడు లాల్. 'మనదగ్గిర అనువైన చిన్న గొడ్డళ్లున్నాయికాబట్టి ఎలాగో తంటాలుపడచ్చులే' అన్నాను నేను, ముందు ఎలాగో అలా క్రిందికి వెళ్ళగలిగితే చాలులే అనుకుంటూ. ఇంతలో సింగు 'మనం విద్యుదుత్పత్తికి తీసుకువచ్చిన ఎనిమిది పెద్ద డైనమోలలోను మూడు మూడిపోయాయికదా, అవి విప్పితే వాట్లోంచి పొడుగైన రాగితీగ తీయవచ్చు. రాగితీగ కాబట్టి ఏదారు చుట్లుగా పురిపెడితే ఒక మనిషి బరువైనా తేలిగ్గా ఆపుతాయి. ఏ గొడవా ఉండదు' అన్నాడు. ఇంతవరకు ఆ ఆలోచన తటనందుకు తిట్టుకుంటూ మళ్ళీ వెనక్కు బయలుదేరాము. పేనిన పొడుగాటి రాగితీగతో మళ్ళీ మేము వెనక్కి వచ్చేసరికి ఇంకో రెండుగంటలు పట్టింది. ఇంక సూర్యరశ్మి రెండుమూడు గంటలకన్నా ఎక్కువవుండదు. కాని మేము ఏమి కనిపెట్టబోతున్నామో అనే ఆతృతతో ఇంకేమీ గమనించకుండా అగ్నిపర్వతపు బిలంవద్దకు వచ్చేశాం. ఈ బిలం చాలా వెడల్పుగా ఉండి, పైభాగం చాలా మృదువుగాను, నున్నగాను ఉన్నది. బలం కోసం మూడు గొడ్డళ్లనీ లోతుగా ఈ భాగంలో పాతిపెట్టి మేము తెచ్చిన తీగని మూడింటిచుట్టూ గటిగా ముడివేశాం. తీగ సన్నగానూ, కొంచెం బలహీనంగాను ఉంది కాబట్టి ఒకరు ముందు దిగి పైవాళ్లకి చెప్పాక రెండవవారు, ఆ తర్వాత మూడవవారు దిగాలని నిశ్చయించాం. ముందే మా వినికిడి వైర్లని పొడుగ్గా ఏర్పాటుచేసుకున్నాం. అందరికన్నా ముందు సింగు, తర్వాత లాల్, ఆఖరున నేను దిగడానికి ఏర్పాటయింది. తీగని ఊతగా తీసుకొని జర్రుమనుకుంటూ సింగు జారిపోయాడు. అతని చెవినుండి నా చెవికి కట్టుకున్న వైరు దాదాపు ౩ ఫర్లాంగులు వెళ్ళి ఆగిపోయింది. వెంటనే 'లాల్ ని దిగమనచ్చు' అంటున్న సింగు స్వరం వినిపించింది. లాల్ తీగని పట్టుకుని నా దృష్టిపథం నించి దాటాడు, నా మాస్కులోని చెవులు చిల్లులుపడేటట్లు సింగు స్వరంలో పిచ్చికేక వినిపించి హడలిపోయాను. ఇంకో రెండు సెకన్లలో అతని చెవికీ నాకూ కట్టబడిన వైరు పటుక్కున తెగిపోయింది. నాకు వినిపించిన కేక లాల్ కి కూడా వినిపించిఉంటుంది. తీగ పట్టుకుని నెమ్మదిగా జారుతున్న అతను ఈ కేకకి హడలిపోయి చేతులు వదిలివేసినట్లున్నాడు, అతన్ని కలిపే వైరు అతివేగంగా రెండు మూడు క్షణాలు వెళ్లిఆగిపోయింది. ఇంతలో అతని నోటినుండి కూడా కేక వినబడ్డం, ఆ వైరుకూడా తెగిపోవడం జరిగింది. రెండు మూడు నిమిషాలు ఏంచెయ్యాలో తోచక స్తబ్ధుడినైపోయాను. ఏమైనాసరే కలిసి చావడానికి నిర్ణయింపబడ్డమేము కలిసే చావాలని తీగని పట్టుకుని జారనారంభించాను. వెలుగులోంచి చీకట్లోకి వచ్చేసరికి నా మనసులో ఒక ఆలోచన తళుక్కున మెరిసింది. వాళ్ళిద్దరికీ దిగగానే చంద్రమండల ప్రాణులవల్ల ఏదైనా ప్రమాదం జరిగిఉండాలనిపించింది. అలాంటివి ఏవైనా ఉంటే అంధకార సంచారం మాత్రమే చేయగలవు కాబట్టి నావద్ద ప్రకాశవంతమైన వెలుగుంటే అవి దడుసుకుంటాయని కూడా అనిపించింది. ఈ విషయం సింగుకి గుర్తుకిరాక, లాల్ కి అవకాశం లేక వారు ప్రమాదానికి గురైఉంటారు. ఈ ఆలోచన తటగానే ఒక చేతోమాత్రమే తీగని పట్టుకొని జారుతో రెండో దానితో నా భుజానికున్న సంచిలోని బేటరీలైటుని తీసుకున్నాను. అది, దానిస్విచ్చి నా చేతిలో ఇమడటం, నా కాళ్లు నేలకి తగలడం ఒక్కసారి జరగాయి. వెంటనే అంధకారాన్ని చీల్చుకుంటూ టార్చిని వెలిగించి అన్నివైపులా చూశాను. నేను టార్చిని వెలిగించిన మరుక్షణం వందలాది గబ్బిలాలు ఎగిరిపోతున్నట్లు శబ్దమై, ఆ గుడ్డి వెలుగులో నా నుంచి దూరమవుతున్న అనేక నల్లటి ఆకారాలు కనిపించాయి. నీరైపోతున్న ధైర్యాన్ని కూడగటుకుని, రోట్లో తలదూర్చి రోకటి పోటుకి దడవడం ఎందుకు అనుకుంటూ తీగని వదిలేసి తుపాకిని ఒక చేత్తోనూ, వెలుగుతున్న టార్చిని రెండో చేత్తోను పట్టుకుని బయలుదేరాను. నాటార్చి వెలుగుపడుతున్న ప్రదేశమంతా అంధకారం, దానితోపాటు మసకగా కనిపిస్తున్న ఆకారాలు మాయమౌతున్నాయి. కాని సింగు, లాలులజాడ ఏమీ తెలియడం లేదు.

దాదాపు ఒక గంటసేపు పిచ్చెత్తిన వాడిలాగా ఇటూఅటూ తిరిగాను. నావద్ద వెలు

...ంవల్ల నాకేమీ ప్రమాదమూ రాలేదు. మా కూ ఇద్దరికీ కూడా తెలియక ఉద్రేకం వచ్చి కోపాన్ని ఆపు కోలేక రెండుమూడుసార్లు చీకట్లోకి తుపాకి పేల్చాను. దానికి తార్కాణముగా ఒక చంద్రమండలపు జీవి కళేబరం దొరికింది. దాదాపు మనిషి ఆకారములో వున్న ఈ జీవి చీకటికి అలవాటు పడడంవల్ల గుడ్లగూబకన్న పెద్దవయిన కళ్లతోను, కొంచెం కొంచెముగా క్రిందికి ప్రవహిస్తున్న ప్రాణవాయువుని పీల్చుకోడానికి అనువుగా పెద్ద ముక్కు రంధ్రాలతోను, ఆహారం చాల తక్కువేమో చిన్న నోటితోను, సన్నగా వెదురుబొంగులా వున్న దేహంతోను విలసిల్లుతోంది. నేను తిరిగిన ప్రదేశమంతా చదునైన నేలతోను, దాదాపు ఎనిమిది తొమ్మిది అడుగుల ఎత్తునవున్న చదునయిన పైకప్పుతోను ఉంది. నేలంతా ప్రాణవాయువు, హోసుపులును గాలిసో మాత్రం జీవించగల ఒక రకమైన నాచులో కప్పబడి ఉంది. ఈ నాచే వారికి ఆహారమనీ, ఆ నాచు నేలపై నున్న కర్బన ఉదజనితాలనుండి నీటిని తయారు చేయగలగడంవల్ల వారికి నీరుకూడ ఇవే సరఫరా చేస్తాయని తర్వాత తెలిసింది. నాచేత చంపబడిన ఆ జీవిని బుజాన్న వేసుకుని, కొంచెం నాచుని గీక్కొని సంచీలో వేసుకుని అన్వేషణ తిరిగి మొదలుపెట్టాను. ఈ సంచారంలో చంద్రమండలపు జీవులు నేలలోని లోతు బోరియలలో ఉంటారనీ కనిపెట్టి బోరియలు కూడా వెదుకసాగాను. చివరికి ఒక బోరియలో ప్రాణావశిష్టుడయి ఉన్న సింగు కనిపించాడు. అతని చుట్టూ ఉన్న గాలిసంచులన్నీ ఖాళీ అయిపోయాయి. అతని శరీరం అంతా గాయాలతో నిండి ఉన్నది. ఒక అరగంటసేపు కష్టపడి అతనికి మళ్ళీ స్పృహా తెప్పించాను. అతను కళ్ళు తెరిచాక, మళ్ళీ మా వినికిడి కి వచ్చాక నేననుకున్న ప్లేటుర్పు విషయం తనకి జ్ఞాపకం రానట్టు అందువల్లే చీకట్లోనుంచుని మాకోసం చూస్తుంటే వున్నటి చేతులు ఒక వంద తనని ముట్టడించాయని ఒక్కసారిగా పడలిపోయి అరిచాననీ చెప్పాడు. వారితో పెనుగు లాడడంలో వినికిడి వైరు తెగిపోయి నట్లు, తర్వాత వారు ఓ వందమంది తనని అతిసున్ని చేసి గాయపరచి ఆ బోరియలో పడేశారనీ, కొంతమంది తన రక్తాన్ని కూడా జుర్రారనీ అందువల్ల తను స్పృహ తప్పి పోయాననీ చెప్పాడు సింగ్.

ఆ తర్వాత దాదాపు నాలుగైదు గంటలు మేము ఆ నేలమాళిగంతా గాలించాము కాని లాల్ దేహంకూడా దొరకలేదు. కొంచెం బల హీనుడూ, పిరికిగుండె కలవాడుఅయిన లాల్ ఇంకా బ్రతికుండడం అసంభవమని మేము ఎప్పుడో నిర్ణయించాం కాని, అతని దేహాన్నైనా కాపాడాలని చాలా తహతహలాడాం. సాధ్యం కాలేదు. ఒక బోరియలో రక్తపు జాడలు కనిపించాయి. కాని ఆబోరియక్రింద ఒక సన్నని బిలద్వారం ఉండడంవల్ల దాంట్లోంచి అతన్ని ఇంకా లోపలికి ఈడ్చేసి ఉంటారని అనుకున్నాం. దాంట్లోంచి మేము లోపలికి వెళ్ళడంగాని, దానిని పెద్దది చేయడంకాని సాధ్యపడలేదు. నాగడియారం ద్వారా బైట మళ్ళీ తెల్లవారి ఉంటుందని ఊహించి లాల్ మీద ఆశ వదిలివేసి మేము పైకి వచ్చేశాం.

ప్రాణాపాయ సమయంలో మాతో ఒకటైన మా ప్రాణ గండాన్ని సమంగా పంచుకుంటూ ప్రాణమిత్రుడైన లాల్ని చంద్ర మండలానికి బలిఇచ్చి బరువైన గుండెలో రాకెట్ ప్రవేశించాం నేనూ, సింగూ. గాలి సంచులు లేకపోవడంవల్ల హాలికాప్టరు లోపల ఉన్నప్పుడు తప్ప తక్కిన సమయాల్లో వర్ణం వగిలి సింగు చాలాబాధ పడ్డాడు. కాని మొత్తంమీద నేను, సింగు మళ్ళీ ప్రాణాల్తో చంద్ర మండలాన్ని విడిచాము. మేము చూసినవి, ఫోటోలు తీసినవి నాకు మా దగ్గిర ఉన్నవి ఒక వజ్రపుపెళ్లి మన భూమిలోకూడా రాబోతున్న ఒక భవిష్యత్ జీవి, ఒక వింతరకపు నాచు మాత్రమే. ★

---

# నాగిరెడ్డి

(48-వ పేజీ తరువాయి)

చదునుచేసి అందరిచేత 'మాయాబజార్' అని ప్రశంసించబడ్డ మనోహరోద్యాన వనంగా రూపొందించారు. అన్నిరోజులూ ఆయన అక్కడే మకాం. అలాగే మొన్న కొన్న విజయాస్టుడియో. రాత్రివేళ మెర్క్యురీదీపాల కాంతిలో ఈపూలమొక్కలూ, అకుపచ్చని పచ్చిక తివాచీలూ, స్వాప్నిక జగత్తు అనిపించేలా నాగిరెడ్డిసౌందర్యపిపాసకు, జీవితంపట్ల ఆయన దృక్పథానికి రూపకల్పనలుగా భాసిస్తాయి.

వ్యాపారదక్షత గురించి కూడా ఒక తమాషా సంఘటన ఉంది. కొలంబాదు, వాహినీలో రద్దీ ఎక్కువై రెడ్డిగారు స్టార్ కంబైన్స్ స్టుడియోను కొన్నాళ్లు అద్దెకు తీసుకొని అక్కడ కొందరు నిర్మాతలకు చోటు చూపారు. ఒక చిత్రానికి అనకట్ట సెట్టు కావాల్సి వచ్చింది. కాల్షీట్ వేళకు సెట్ సిద్ధం కాలేదు. ఈమాట నాగిరెడ్డిగారికి 12 గంటలు ముందర తెలిసింది.

'మీకు రాత్రికి సెట్ రెడీ అవుతుంది' రండి అని చెప్పాడు నిర్మాతలకు. తక్షణం, వలభైమంది పనివారిని నాలుగు లారీలలో స్టార్ కంబైన్స్ కు పంపి, అక్కడ నిర్మాణంలో ఉన్న ఆ పెద్ద సెట్ భాగాలన్నీ వాహినికి తెప్పించి, 9 అయే సరికి సెట్ సిద్ధంచేయించేశారు.

తను లోపల ఎవరు అసంతృప్తి చెందినా మహాబాధగా ఉంటుంది ఆయనకు.

* * *

"అపేక్ష చూపితే, ఎదటి మనిషి నిన్ను తన వాడిగా, తన బిడ్డలా చూసుకుంటాడు. నీకన్న పెద్ద అయినా, చిన్న అయినా సరే" అన్నది ఆయనకు తాతగారు నూరిపోసిన నీతి. ఆయనదగ్గర 'ధనియాలు' అనే పనివాడు ఉండేవాడు.

"ఆ యిద్దరికీ పరస్పరం జీవితాంతం ఉన్న గౌరవం, ఆ అపేక్ష ఎన్నడూ మరచిపోలేను. నాజీవితంలో నా వ్యవహారాలలోకూడా అటువంటి సత్సంబంధాలు ఉండేలా చేసుకోవాలనే నాయకత్వంలా కృషి చేస్తాను" అన్నారు నాగిరెడ్డి.

ఎవరికైనాసరే, తనసుమనసారాగౌరవించి, అభిమానిస్తున్న మనిషి ఇంకోడున్నాడన్న ఆలోచనకన్న అదే ఎంతో బలం ఇస్తుందని ఆయన నమ్మకం. కడుపునొప్పిగా ఉన్న ఒక కృష్ణా రామా అనే బదులు ఆప్తమిత్రుడినో, ఆలుబిడ్డలనో పేరుతో పిలిస్తే వాళ్లు తక్షణం వచ్చి, ఏదో సేవచేసి బాధ తగ్గిస్తారు. వాళ్ళే ప్రత్యక్షదైవాలు అంటారాయన.

* * *

నాగిరెడ్డిగారు ఒకరోజు రాత్రి ఇంటికి వచ్చేసరికి చిన్నకొడుకు వేణు, మైసూరు వెళ్తానని చెప్పి అనుమతి అడగవచ్చాడు. "తిరిగి తిరిగి కష్టపడి వచ్చారు. ఇప్పుడే ఈ గొడవలన్నీ ఏమిటి నాయనా" అని తల్లి మందలించింది.

"కొన్నాళ్ళు కష్టపడాలి మరి. నేను పెద్దవాణ్ణి అయితే ఆయన రాను తీసుకో వచ్చు అవన్నీ నేనే చూస్తాను" అన్నాడు ఆ అబ్బాయి.

* * *

"అంతకన్నా నాకేంగావాలి?" అన్నారు నాగిరెడ్డిగారు. ★


## పిల్లలకు బహుమానాలు

భారత నాయకుల రంగుల పటములు (నిట్టిబొమ్మలు) - 12, మరల పటము ఒకటి - మీకు కావలెనా? అయితే మీ పూర్తి పేరు అడ్రసు ఇంగ్లీషులో వ్రాసూ 8 నయా పైసల పోస్టు స్టాంపులు కొరకు రెండు పంపండి.

The Commercial Center (10)
169/2, Sarat Ghosh Garden Rd,
Calcutta-31 (India)